కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు పిఎస్ రాధాకృష్ణ, ఎండి.ఆనంద్‌బాబు, నగేష్

కందిపప్పు లేదు..!

- ఈ నెల రేషన్‌లోనూ సరఫరా చేయని ప్రభుత్వం
- బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.200

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని, ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ఇటీవల జరిగిన సమీక్షల్లో చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది కూటమి సర్కారు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెడుతుందంటూ చెప్పుకొచ్చారు. ఆచరణలో పూర్తి స్థాయిలో సరుకుల పంపిణీపై దృష్టి సారించలేకపోతున్నారు. నాలుగు నెలలుగా రేషన్‌లో కందిపప్పు సరఫరా కావడం లేదు. కేవలం బియ్యం, పంచధారతోనే సరిపెడుతున్నారు...

కర్నూలు జిల్లాలో 1,228 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో 6,76,209 రేషన్ కార్డులు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 5,41,804 రేషన్‌కార్డులు ఉన్నాయి. వాటికి నెలనెలా బియ్యం, కందిపప్పు, పంచధార పంపిణీ జరుగుతోంది. కందిపప్పును మాత్రం రెండు నెలలుగా ఇవ్వడం లేదు. ఒక్కో కార్డుకు కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన నెలకు కర్నూలు జిల్లాకు 676.209 మెట్రిక్ టన్నులు, నంద్యాల జిల్లాకు 541.804 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం ఉంది. జిల్లాలో కొన్ని నెలలుగా కందిపప్పు సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. రెండు నెలలుగా పూర్తిగా నిలిపివేయడంతో పేదలు పప్పు నీళ్లకు కూడా దూరమయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేయాల్సిన సరుకులను ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ వస్తోంది. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అంటూ అవసరమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం మాత్రమే పూర్తిస్థాయిలో ఇచ్చారు. ప్రతి నెలా కందిపప్పు అరకొరగానే పంపిణీ చేశారు. పండగ తోఫాలకు 'ఫుల్‌స్టాప్' పెట్టారు. ఈ ఏడాది జూన్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా అన్ని సరుకులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కానీ ప్రస్తుతం

పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం కందిపప్పు కూడా సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారుల్లో నిరాశే మిగిలింది. ఈనెల, వచ్చే నెలల్లో వినాయక చవితి, దసరా వంటి పండగలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని రేషన్ సరుకులను ఇస్తుందని లబ్ధిదారులు ఆశిస్తున్నారు.

బహిరంగ మార్కెట్‌లో కొనలేక

ప్రజలు నిత్యం వాడే కందిపప్పు నాణ్యతను బట్టి ధర రూ.160 నుంచి 200 వరకూ ఉంది. రాయితీ పోను కిలో కందిపప్పు రూ.67కే లభిస్తున్నందున రేషన్ షాపుల ద్వారా కందిపప్పు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నా కూటమి సర్కారు సైతం పట్టించుకోవడం లేదు. కందిపప్పు ధర భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దానికి తోడు పేదలపై భారాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. కందిపప్పు కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడింది. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తున్నామనే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్‌ల ద్వారా ప్రభుత్వం కందిపప్పు పంపిణీ చేపట్టింది. అది నాణ్యత తక్కువగా ఉండడంతో వినియోగదారులు కొనుగోలు చేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరపై రూ.10 నుంచి రూ.20 వరకు కిలోపై ధర తగ్గిస్తున్నా, ఇది రెండో రకం కందిపప్పు కావడంతో తీసుకునేందుకు ఎవరూ ఇష్టపడడం లేదు.

పెండింగ్ జీతాలు ఇప్పించండి

మేయర్ క్యాంపు కార్యాలయం ముందు క్లాప్‌డ్రైర్ల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 9 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించే ఆదుకోవాలని మేయర్‌ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 9నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ క్యాంప్ ఆఫీస్ ముందు సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన ధర్నా చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మారెళ్ళ విజయ రామాంజనేయులు, సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు నరసింహులు, నగర ఉపాధ్యక్షుడు మహమూద్ పాల్గొని మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 9 నెలలుగా జీతాలు పెండింగులో ఉండటం వలన కార్మికుల కుటుంబాలు గడవక చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు. మేయర్ కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంత ముఖ్యమో ఆ పని చేసిన కార్మికుల జీతాలు ఇప్పించడం కూడా అంతే ముఖ్యమని తెలుసుకోవాలని వారు గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ.18500 జీతం, ఇఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని

మేయర్ క్యాంపు కార్యాలయంముందు ధర్నా చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

చెప్పి బినామీ ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు. గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని కొంత పెండింగ్ జీతాలు ఇచ్చి ఇప్పటినుండి జీతాల బాధ్యత నాదేనని మేయర్ సమక్షంలో ఒప్పుకుని పని చేయించుకుని కార్మికులను మోసం చేశారని తెలిపారు. 9 నెలలు పూర్తయినా జీతాలు ఇవ్వకుండా కార్మికులను భయపెడుతూ పని చేయించుకుంటున్నారు తప్ప ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం కార్మికులను మోసం చేసినందుకే ఇంటికి పంపించారని మేయర్ గుర్తించి స్టాండింగ్ కమిటీని ఏర్పాటు క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇప్పించాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం రూ.24 వేల జీతాన్ని ఇప్పించి, ఇఎస్ఐ, పిఎఫ్, పని భద్రత కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమం ముగిసిన తరువాత మున్సిపల్ మేయర్ బివై రామయ్య వినతి తీసుకోని కమిషనర్‌తో మాట్లాడి జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

మెడికల్ కళాశాల పనులను చేపట్టాలి

కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఆదోనిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకష్ణ జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు వై.నగేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని లో నిర్మాణంలో వున్న మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి అడ్మిషన్స్ చేప ట్టాలన్నారు. అటువంటిది రాష్ట్రంలో కొత్తగా మంజూరైన మెడికల్ కాలేజీలలో సీట్లు మంజూరు చేసి అడ్మిషన్స్‌కు సిద్ధమైనవన్నారు. ఆదోని స్పిన్నింగ్ మిల్స్, అయిల్స్, జిన్నింగ్, ప్రెస్సింగ్ పరిశ్రమలతో మూడు పూవులు-ఆరు కాయలు మాదిరిగా అభివృద్ధి చెందుతూ రెండవ బొం బాయిగాలి ప్రసిద్ధి కెక్కినదన్నారు. అటువంటి ఆదోని అభివృద్ధిని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, ఎంపి జోక్యం చేసుకొని ఆదోనిలో అగ్రికల్చర్ చాలా చాలా పనులను పూర్తిచేసేలా వెంటనే అడ్మిషన్లు చేపట్టేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

శాఖల్లో దరఖాస్తులు పెండింగ్

కలెక్టర్ రంజిత్ బాషా

గ్రీవెన్ డేలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో కొన్ని శాఖల్లో దరఖాస్తులు పెండింగులోనే ఉంటున్నాయని వాటిని పరిష్కరించడం లేదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ రీ ఓపెన్ , ఇంకా చూడనివి, గడువు దాటిన కేసులపై సమీక్షించారు. ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని, శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ, కర్నూలు ఆర్‌డిఒలు, డిపిఒ, హౌసింగ్, కేసులు, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు సంబంధించి ఫిర్యాదులు రీఓపెన్ అయ్యాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సిఎంఒ ఫిర్యాదులకు సంబంధించి ఇప్పటి వరకు 34 పెండింగ్ ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా వంద రోజుల లక్ష్యాలను మండల వారీగా విభజించి నిర్ణయించారు. డిఆర్ఒ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి విరాళం అందజేత

వరద సహాయక చర్యలకు విరాళంగా సీఎం సహాయ నిధికి సోమవారం రూ.1,01,116 చెక్కును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషకు ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ప్రభాకర్, సెక్రెటరీ కె.రాఘవేంద్ర ప్రసాద్ అందజేశారు. జిల్లా కలెక్టర్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

విచారించి న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు కొత్తపేటలోని కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం మొత్తం 91 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై

వినతులు సీకరిస్తున్న ఎస్‌పి

చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ గుణశేఖర్ బాబు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్

24 నుండి పొలం పిలుస్తుంది

పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్

ప్రజాశక్తి- పత్తికొండ

అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకుంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్ అన్నారు. సోమవారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో పత్తికొండ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి మోహన్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 24 నుండి ప్రతి మంగళ , బుధవారం లో పట్టణ, గ్రామీణ స్థాయిలో పంట పొలాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యవసాయ అధికారులు పంటలపై రైతులకు సూచనలు, సలహాలు , మెలుకువతో పాటు సాగుపై అధిక దిగుబడి గురించి అవగాహన కల్పిస్తారన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు, హార్టికల్చర్ అధికారి దస్తగిరి, వెల్దుర్తి మండల వ్యవసాధికారి అక్బర్‌బాష, ఉద్యాన విస్తరణ అధికారి సునీల్, ఖాజా హుస్సేన్, లక్ష్మీనారాయణ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్స్ మూయించి కల్వర్టు నిర్మించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో మాన్యుహోల్స్ మూయించి కల్వర్టులు నిర్మించాలని కోరుతూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ పివి రామలింగేశ్వరకు సిపిఎం

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎం.రాజశేఖర్, తదితరులు

ఓల్డ్ సిటీ కమిటీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్, అబ్దుల్ దేశాయ్, నాయకులు, డి.పార్వతయ్య, జయమ్మ, మూస మియా ఉన్నారు. కర్నూలు పాత బస్తీ సవేరాహోటల్ ప్రక్కన కల్వర్టు లేకపోవడంతో, డ్రైనేజీలోచెత్త ,చెదారం అంతా ఇరుక్కొని పోయి, అజంతాహోటల్ మీదుగా పాత బస్టాండు సర్కిల్ వరకు మురుగునీరు ప్రతిరోజు ప్రవహిస్తూ ఉందని,దీని ద్వారా ఈగలు,దోమలు, చెడు నీటి ద్వారా పురుగులు బయటకి వస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యంబారిన పడే అవకాశం ఉందన్నారు. బండి మెట్టలోని ,చత్రిభాగ్ హౌస్ నెంబర్ 34/59 ఎ ఇంటి ఎదురుగా, రెండు మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండడంతో, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే స్పందించి, గట్టి చర్యలు తీసుకొని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గణేష్ నిమజ్జనానికి సౌకర్యాలు కరువు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు

ప్రజాశక్తి- పత్తికొండ

గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ,ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. పత్తికొండలో నిమజ్జన ఏర్పాట్లల్లో జిల్లా కలెక్టర్ , ఎస్‌పి ఆదేశాలను మండల అధికారులు పూర్తిగా మర్చిపోయారు. పత్తికొండ మండల పరిధిలోని 17 పంచాయతీలో గణేష్ ఉత్సవాలను ప్రజలు, భక్తాదులు ఘనంగా నిర్వహించారు. నిమజ్జన ఏర్పాట్లను చేయడంలో అధికారులు పూర్తిగా మర్చిపోయారు. పత్తికొండలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు అరకొర, గ్రామీణ ప్రాంతాలలో గణేష్ మహారాజును కుంటలు, చెరువులు, హంద్రీ ప్రధాన కాలవల్లో నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జన ఘాట్ల ప్రాంతం దగ్గర బారికెట్ల, జెసిబి, విద్యుత్ ,ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రాణాలు కోల్పోతే మండల అధికారులు బాధ్యత వహించాల్సిందంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యడవలిలో రూ.24 వేలు పలికిన వినాయకుని లడ్డు

మద్దికేర : వాల్మీకి గ్రూపు ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డు రూ.24 వేలకు పలికినట్లు వాల్మీకి గ్రూప్ సభ్యులు తెలిపారు. యడవలి గ్రామపంచాయతీలో సోమవారం వినాయకుని నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. నిమజ్జన వద్ద జరిగిన లడ్డు వేలం పాటలో రూ.24 వేలకు కైరుప్పల హనుమన్న దగ్గిచుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా వినాయకుని లడ్డును దక్కిచుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ లడ్డును దక్కించుకునేందుకు పలువురు పోటీ పడ్డారు.

ప్రశాతంగా గణేష్ నిమజ్జనం

క్రిష్ణగిరి : క్రిష్ణగిరి మండలంలోని పోలకల్లు, సంఘాల, తదితర గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. పోలికల్లు గ్రామంలో సోమలింగన్న గౌడ్, శివ ఆధ్వర్యంలోఆగవేలి గ్రామంలో వెంకటేష్,శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంఘాల గ్రామంలో మనివర్ధన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో చుంచు ఎర్రగుడి గ్రామంలో ప్రకాష్ గౌడ్ శేఖర్ గౌడ్ రంగస్వామి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ,లడ్డు వేలం పాటలు, గణేష్‌ను ఊరేగింపు ప్రతి గ్రామంలో పిల్లలు పెద్దలు పాల్గొన్నారు. పోలీసు జాగ్రత్తలు చెప్పి ఊరేగింపునకు సహకరించారు.

మద్దికేర : వేలంలో లడ్డును దక్కించుకున్న హనుమన్న

ఉపాధ్యాయులను నియమించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ఎస్‌ఎపి క్యాంపులో ఉన్న కట్టమంచి రామలింగారెడ్డి స్మారక మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని పాఠశాల విద్యా కమిటీ దుదేకొండ కుమార్ డిఇఒను కోరారు. ఈ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ఉన్నారని, వారికి బోధించేందుకు అవసరమైన ఉపాధ్యాయుల లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు డిఇఒ కె.శామ్యూల్‌కు వినతిపత్రం అందజేశారు.

14న ఎపిటిఎఫ్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 14న కర్నూలులోని ఎపిటిఎఫ్ జిల్లావిద్యా వైజ్ఞానిక మహాసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఇస్మాయిల్, ఐ.మరియానందంలు తెల్పారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎపిటిఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలు ,20వ రాష్ట్ర విద్యా - వైజ్ఞానిక మహాసభలను అక్టోబర్ 6,7,8 తేదీల్లో విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

రైతుల పొలాలకు దారి చూపండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం, పంచలింగాల గ్రామంలో ఆర్‌డిఎస్ కాలువ ఆయకట్టు రైతులు పొలాలకు వెళ్లేందుకు దారి చూపించాలని రైతులకు దారి చూపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ డిమాండ్ చేశారు. పంచలింగాలలో రైతుల పొలాలకు ఉండే దారిని కబ్జా చేసిన ప్రాంతాన్ని మండల కార్యదర్శి పిబి ఉషనయ్య, మండల నాయకులు గ్రామ మాజీ సర్పంచి బి.వెంకటేశ్వర్లు, రైతులు ఎం.ఆదాం, ఉషనయ్య, అబ్దుల్లాలు పరిశీలించారు వారు మాట్లాడుతూ కాలువ ద్వారా దాదాపు రూ.3 వేల ఎకరాలకు నీళ్లు వచ్చేదని, అదే కాలువ వెంట రైతుల పొలాలకు దారి ఉండేదన్నారు. కాలువ నీళ్లు ఆగిపోయిన తర్వాత కాల్వ వెంట ఉండే దారిలో రైతులు పొలాలకు వెళ్లి వర్షాధారితమైన పంటల పొలాలను వేసుకొని జీవిస్తున్నారు. కాలువను పూర్తిచేసి రైతుల దారిని పూడ్చివేసి రియల్

కబ్జాకు గురయిన దారిని చూపుతున్న నారాయణ, తదితరులు

ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారన్నారు. దారి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ ప్రాంతానికి నిత్యం రాకపోకలు రైతులు చేయాల్సి ఉందన్నారు. పంటలు వస్తే మాసూలు ఇంటికి తీసుకొచ్చుకునే అవకాశం కూడా లేకుండా పోతుందన్నారు. మరో రైతు పొలంలోకి వెళితే ఘర్షణ జరుగుతుందన్నారు. కబ్జాకు గురైన ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలన చేయాలని, తదనంతరం రైతులకు వెంటనే దారిని ఏర్పాటు చేయాలన్నారు. కాలువను కాలువ పక్కన నుండి దారిని కబ్జా చేసిన కబ్జాకోరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తే వారు రెవెన్యూ మండల అధికారులకు పంపితే 15 రోజులైనా నేటికీ కనీసం పరిశీలనకు కూడా రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించకపోతే గ్రామ ప్రజానీకాన్ని కూడగట్టి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు



కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరం నుండి మున్సిపల్ కార్మికులు విజయవాడలో వరద ముంపు ప్రాంతాలలో పనిచేయడానికి దాదాపు 200 మంది వెళ్లారని, వారికి తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,తగిన సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరైన రామలింగేశ్వరకు సోమవారం వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు నుండి విజయవాడ వెళ్లి వరద ముంపు ప్రాంతాలలో శుభ్రం చేస్తున్న వారికి సరైన ఆహార పదార్థాలు అందించడం లేదని,విశ్రాంతి తీసుకొనడానికి సరైన వసతులు లేవని తెలిసిందని, కష్టపడి పని చేస్తున్న కార్మికులకు సరైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. కొంతమంది అనారోగ్యానికి గురైన పరిస్థితి ఉందని, అటువంటి వారిని వెంటనేసొంత ఇంటికి పంపించే ఏర్పాటు చేయాలన్నారు. విజయవాడలోనాలుగు రోజులు పని పూర్తిచేసిన కార్మికులను తిరిగి కర్నూలుకు రప్పించాలన్నారు. వారికి ప్రత్యేక సెలవులు ఇవ్వాలన్నారు. సిఐటియు ఓల్డ్ సిటీ నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ టౌన్‌మోడల్ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుటకు గెస్ట్‌లెక్చర్ ఫ్యాకల్టీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సి.సుంకన్న వెల్లడించారు. సోమవారం కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాల పరిధిలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుటకు ఎంఏ ఇంగ్లీషు పీజీ కోర్సులో 50శాతం పైగా మార్కులు ఉన్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తును కళాశాలలో అందజేయాలని పేర్కొన్నారు. గెస్ట్ లెక్చరర్ ఫ్యాకల్టీకి రూ.పదివేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తామన్నారు. 13న కళాశాలలో ఇంటర్వ్యూలు కూడా ఉంటాయన్నారు.

నేడే డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు2 డిపో పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రవాణా సమస్యల పరిష్కారం కోసం సలహాలు సూచనలు స్వీకరించుటకు ఈనెల 10న సాయంత్రం 4గంటల నుండి ఐదు గంటలకు డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టుడిపో మేనేజర్ బి.సర్దార్ హుస్సేన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు 9959225794 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పారిశుధ్యానికి ప్రాముఖ్యత

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామాల్లో పారిశుధ్యానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం ఆదోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదోని మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, పారిశుధ్యం, వ్యవసాయ రంగాల్లో ఎప్పటికప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సూచనలతో ప్రగతిని సాధించి గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. మండలంలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, విద్యార్థులకు ప్రణాళికలు రూపొందించుకుని ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డు రూమ్, వీఆర్ఓ, ఎలక్షన్ రూమ్ ప్రతి గదినీ తనిఖీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తహశీల్దార్ శివరాముడు, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఎంపిడిఒ గీతవాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా పరిష్కార వేదిక

- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న అధికారులు

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రజా పరిష్కార వేదికను తీసుకొచ్చిందని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్, జెసి నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. ప్రజలు సమస్యలను దరఖాస్తుల రూపంలో ప్రజా పరిష్కార వేదికలో అధికారులకు తెలపాలన్నారు. ఆ దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిష్కరించడానికి కృషి చేస్తారన్నారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఎఇ జయలక్ష్మి, ఎంఇఒ సావిత్రి, ఇఒఆర్‌డి బాలన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న పాల్గొన్నారు.

'విశాఖ స్టీల్' పట్ల ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ

నేడు ఆందోళన : కార్మిక సంఘాలు

మాట్లాడుతున్న రాముడు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా మంగళవారం చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు నాయకులు తిమ్మగురుడు, రాముడు, ప్రసాద్ కోరారు. సోమవారం ఎమ్మిగనూరులోని సిపిఐ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఏకైక ప్రభుత్వ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమేనని తెలిపారు. ఆ ప్లాంట్‌ను ప్రయివేటీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో 32 మంది ప్రాణత్యాగం ఉందని తెలిపారు. వేలాది ఎకరాలను రైతులు త్యాగం చేశారని చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి పొందుతున్నారని, అలాంటి స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, కార్మిక సంఘాల నాయకులు వీరేష్, ఏసోబు, రాజు, రామాంజి, సమీవుల్లా, నరసింహులు, సుంకన్న, మల్లికార్జున గౌడ్, నాగరాజు, పెద్ద సుంకన్న, చిన్న నరసింహులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

విజయవాడ వరద బాధితులకు మంత్రాలయం వాసి కురువ రవి సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. విజయవాడ వరద బాధితుల అన్నదానానికి రూ.10 వేల నగదు అందజేయడంతో పాటు సమీపంలో ఉన్న రెండు వృద్ధాశ్రమాల్లో ఉన్న సుమారు వంద మంది బాధితులకు సోమవారం అన్నదానం చేశారు. స్థానికంగా చిన్న భవనాన్ని అద్దె తీసుకొని హోటల్ నిర్వహిస్తున్న కురువ సాయిబాబా కుమారుడు కురువ రవి తనకు తోచిన సహాయం అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.

బీవీ వర్సెస్ కోనేరు

- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అసంతృప్తులు
- ఎమ్మెల్యే బీవీ పార్టీ నాయకత్వాన్ని దూరం పెడుతున్నారా..?

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో టిడిపి వర్సెస్ టిడిపి అన్న చందంగా తయారయింది. టిడిపిలో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి గ్రూపు మాజీ కౌన్సిలర్, ఎమ్మెల్యే బీవీ తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి ప్రియ శిష్యుడు కోనేరు నాగేంద్రప్రసాద్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అసంతృప్తులు తారా స్థాయికి చేరుకోవడం సర్వత్రా చర్చ కొనసాగుతోంది. పట్టణంలో కేడర్‌ను బీవీ.జయనాగేశ్వర రెడ్డి దూరం పెడుతున్నట్లు చర్చ సాగుతోంది.

మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ ఇసుక మట్టి తరలింపుపై రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక తరలింపుపై సడలింపులు ఇచ్చినట్లు వచ్చినప్పటికీ, నియోజకవర్గంలో దాదాపు 45 రోజులు ఇసుక మట్టి(గ్రావెల్) రవాణా నిలిపివేయడంతో ఇతర ప్రాంతాల నుంచి అవసరాల నిమిత్తం తెప్పించుకున్నారు. దీనిపై కోనేరు నాగేంద్రప్రసాద్ బహిరంగంగానే పట్టణంలో టిడిపిలో అసంతృప్తిగా ఉన్న నేతలు చెప్పుకుంటున్న షాడో ఎమ్మెల్యే ఇసుక, మట్టి తరలింపునకు ధరలు నిర్ణయించడంతోనే పంపిణీ ప్రారంభమైనట్లు ఆయన ఆరోపించారు. అధికారుల బదిలీలపై కూడా పెద్ద ఎత్తున పైరవీలు జరిగినట్లు ఆ షాడో ఎమ్మెల్యే చెబితేనే కొత్తగా వచ్చే వారికి ఒక రేటు, ఇక్కడే ఉండే వారికి మరో రేటు నిర్ణయించినట్లు ఆరోపణలు చేశారు. దీనిపై కూడా కోనేరు ప్రకటన చేశారు. ఎమ్మెల్యే గ్రూపునకు చెందిన విద్యార్థి సంఘం నేత, కోనేరు నాగేంద్ర ప్రసాద్‌ను టార్గెట్ చేస్తూ పట్టణానికి చెందిన మీడియా, ఇతర వాట్సాప్ గ్రూపులో తీవ్ర పదజాలంతో ప్రకటనలు చేస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి 2014 నుంచి 19 వరకు ప్రతిపక్ష నాయకులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని, ఆ విషయంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఆరోపణ చేశారు. దానిపై 2021లో టిడిపి అధికారంలో ఉన్నా వైసిపి నాయకులు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. పట్టణానికి చెందిన టిడిపి మాజీ కౌన్సిల్ కోనేరు నాగేంద్రప్రసాద్ జులై 2021లో సమాచార హక్కు చట్టం ప్రకారం అప్పటి డిజిపి సవాంగ్ కార్యాలయాన్ని సమాచారం కోరారు. దానిపై ఎటువంటి పెగాసస్ లాంటి సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయలేదని,

ఇదంతా అసత్య ప్రచారమని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయానికి సమాచారం పంపారు. అప్పట్లో ఈ సమాచారం తీసుకోవడంతోనే చంద్రబాబు ఈ వివాదంలో బయటపడినట్లు టిడిపిలో చర్చ సాగింది. ఇంత సమాచారం తీసుకున్న కోనేరు నాగేంద్రప్రసాద్ పార్టీలో సభ్యత్వం ఉండగా, టిడిపి ఆన్‌లైన్ సభ్యత్వాన్ని కూడా అందుబాటులో ఉంచింది కదా. దీనిపై ఆరోపణలు చేస్తున్న వారి అభిప్రాయాలు ఏమి. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పట్టణంలో వైసిపి అభ్యర్థులలో గెలిచిన ఓ కౌన్సిలర్ 69 బ్యాచ్ సారథ్యం వహిస్తున్నాడని, ఆ బ్యాచ్ పేరుతో అప్పట్లో దాడులు చేస్తున్నారని ఆరోపణలు చేసిన టిడిపి నాయకులు, ప్రస్తుతం ఆ కౌన్సిలర్‌ను టిడిపిలో చేర్పించుకోవడం ఏమిటని టిడిపిలోనే ఓ చర్చ సాగుతోంది. ఈ మూడు నెలల్లోనే కేడర్‌లో ఎందుకు అసంతృప్తి, కోనేరు ప్రకటనలో వాస్తవాలు ఎంత, ఎమ్మెల్యే ఈ ప్రకటనలపై నోరు మెదుపుతారా లేదా అనే చర్చ సాగుతోంది.

విద్యార్థులను దూషించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్

ప్రజాశక్తి - నందవరం

పూలచింత గ్రామం ఎంపియుపి స్కూల్ విద్యార్థులను కులం పేరుతో దూషించిన ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు పవన్‌ను సస్పెన్షన్ చేస్తున్నట్లు జిల్లా విద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఇఒలు సోమవారం తెలిపారు. దళిత విద్యార్థులను దూషించిన ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయించి ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎంఆర్‌పిఎస్ నాయకులు దళిత విద్యార్థులకు అండగా నిలిచారు. పూలచింత గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రంగప్ప, పిడిఎస్‌యు నాయకులు సురేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు శాంతిరాజు మాట్లాడారు. విద్యార్థులపై కుల వివక్ష చూపిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారులు సస్పెన్షన్ చేయడం మంచి పరిణామమని తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల రైతులు నష్టపోయారని, వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల నాయకుల అశోక్, యూసుఫ్ బాష కోరారు. సోమవారం వారు మాట్లాడారు. మండలంలో గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. పత్తి పంటకు భారీగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఖరీఫ్ ప్రారంభంలో సాగు చేసిన పత్తి పంట మంచి పూత, కాయ దశలో ఉండగా వర్షాలు కురిసి పూత, కాయ రాలిపోయిందని తెలిపారు. అధిక తడి వల్ల పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఇదే తరహాలో టమోటా, మిరప వంటి వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, చేతికొచ్చిన వేరుశనగ పంట వర్షాలకు కుళ్లిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టినా రైతుకు ప్రకృతి నిరాదరణ వల్ల భారీగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేటట్లు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీరశేఖర్

'సేవా దృక్పథం అలవర్చుకోవాలి'

ప్రజాశక్తి - ఆలూరు

ప్రతి ఒక్కరూ సేవా దక్పథం అలవర్చుకోవాలని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నాయకులు నెట్టెప్ప తెలిపారు. సోమవారం టిడిపి కార్యాలయంలో సీనియర్ నాయకులు వీరభద్ర గౌడ్‌కు రూ.21 వేలు వరద బాధితుల సహాయార్థం విరాళం అందించారు. ఈ సందర్భంగా నెట్టెప్ప మాట్లాడారు. విజయవాడలో వరదలతో అతలాకుతలం అయిన ప్రజలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు.

విరాళం అందజేస్తున్న ఆర్ఎంపిలు

శభాష్ యాగ్నిక్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని కిడ్డీస్ రూట్స్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న యాగ్నిక్ వరద బాధితుల సహాయం కోసం పాకెట్ మనీని విరాళంగా అందజేశాడు. తాను దాచుకున్న పాకెట్ మనీ రూ.2,080ను సోమవారం పాఠశాల యజమానులకు అందజేశాడు. రాష్ట్ర బ్రాహ్మణ, అర్చక సంఘం అధ్యక్షులు వెల్లాల మధుసూదన శర్మ మనుమడు యాగ్నిక్ చిన్నతనంలోనే సేవా దృక్పథంతో సహాయం చేయడం పట్ల తోటి విద్యార్థులు శభాష్ అంటున్నారు. ఆపదలో ఉన్న వారికి విరాళం ఇవ్వడంతో పాఠశాల యజమాన్యం డైరెక్టర్లు కేశవ నారాయణరెడ్డి, నారపురెడ్డి యాగ్నిక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వెల్లాల మధుసూదన శర్మ మాట్లాడారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన వారికి చేయూతనివ్వడం కోసం మంచి కార్యక్రమం చేపట్టారని చెప్పారు. పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



దళిత, బహుజన రాజ్యాధికారం రావాలి

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయులు

ప్రజాశక్తి - ఆదోని

రాయలసీమలో దళిత, బహుజన రాజ్యాధికారం రావాలని వక్తలు తెలిపారు. సోమవారం ఆదోనిలోని భీమాస్ ఫంక్షన్ హాలులో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.సాయిబాబా, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.షేక్షావలీ, గౌరవ సలహాదారుల దేవిశెట్టి ప్రకాష్, తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, వైస్ ప్రెసిడెంట్ మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మాట్లాడారు. యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని తెలిపారు. ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాజకీయ పార్టీల నిర్లక్ష్యంతో దగాపడ్డ రాయలసీమను అభివృద్ధి చేయాలని కోరారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌ను ఆదోని జిల్లాగా ప్రకటించాలని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం ఆదోని అని, విద్యాభివృద్ధి కోసం ఆదోనిలో యూనివర్సిటీ స్థాపించాలని డిమాండ్ చేశారు. బీసీ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, ఢణాపురం శేషన్న, మలేకర్ శ్రీనివాసులు, మహాదేవప్ప, డాక్టర్ యు.సోమశేఖర్, కపటి వీరభద్ర, బి.రాముడు, బెస్త సంఘం పట్టణ నాయకులు ప్రకాష్, బి.మల్లేశ్వరప్ప, ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు రామలింగయ్య, బండారి రాజేశ్వరరావు, దీపక్, నల్లారెడ్డి, చిన్న ఈరప్ప, ఉరుకుంద, నరేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది. కౌతాళంలో వివిధ వినాయక మండళ్ల ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయక విగ్రహాలు పూజల అనంతరం ఊరేగింపుగా తీసుకొచ్చారు. గ్రామంలోని పురవీధులుగా గుండా ఊరేగిస్తూ తుంగభద్ర దిగువ కాలంలో నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ప్రసాదం పంపిణీ చేశారు. సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపిడిఒ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దార్ వీరభద్ర గౌడ్, సర్పంచి పాల్ దినకరన్ ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండలంలోని ఎరిగేరి, సులేకేరి, బంటకుంట గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. **ఆలూరు** నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనం నిర్వహించారు. ఆలూరు, హాలహర్వి పట్టణ, గ్రామాల నుంచి గణనాథుని డప్పు, డిజెలతో ఊరేగిస్తూ బాపురం ఎల్ఎల్‌సిలో నిమజ్జనం చేశారు. సిఐ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐల పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. **ఆస్పరి**లోని పురవీధుల గుండా ఊరేగించి చెరువు, మ్యకులోలు బెంచి, మర్లకుంటలలో నిమజ్జనం చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సిఐ మస్తాన్ వలీ బందోబస్తు నిర్వహించారు. **దేవనకొండ**లో వివిధ కాలనీల్లో కొలువైన వినాయక విగ్రహాలు నిమజ్జనం నిర్వహించారు. **నందవరం** మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించారు. విగ్రహాలను నాగలదిన్నె తరలించి తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు. **గోనెగండ్ల**తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నిమజ్జనం నిర్వహించారు. మూడో రోజు మేళాతాళాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లి గాజులదిన్నె ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. **మంత్రాలయం**లో గణనాథుని తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు. గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ డిజెలతో, నృత్యాలు చేస్తూ రంగులు వేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య ఊరేగించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. **ఎమ్మిగనూరు** సోమప్ప సర్కిల్ మీదుగా ఆదోని రోడ్డులో ఉన్న ఎల్ఎల్‌సి వినాయక ఘాట్ వరకు ఊరేగించారు. నాలుగు జెసిబి సహాయంతో నిమజ్జనం చేయించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌ఛార్జ్ డీఎస్పీ శ్రీనివాస చారి నేతృత్వంలో పట్టణ, గ్రామీణ సిఐలు సుదర్శన్ రెడ్డి, విక్రమ్ సింహ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కౌతాళం : గణేష్ నిమజ్జనంలో ఆవాజ్ ఆధ్వర్యంలో మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. మదీనా మజీద్ దగ్గర ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని సిఐ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఎంపిడిఒ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దార్ వీరభద్ర గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు మారుతి మోహన్, రాఘవేంద్ర రెడ్డి, దేశాయి ప్రహ్లాద చారి, బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్, ఉప సర్పంచి తిక్కయ్య, ఆవాజ్ నాయకులు ఖాజా హుస్సేన్, సయ్యద్ దూద్ బాషా, వలీ సాబ్, షేక్షావలీ, మహబూబ్ పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న సిఐ

కర్ణాటక మద్యం పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సిఐ భార్గవ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని సోగనూరు రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెట్ల పొదలో దాచిన కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు ఎన్‌టిఆర్ కాలనీ నివాసి దత్తాత్రేయను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గం మాధవరం చెక్‌పోస్టు వద్ద రచ్చుమర్రి గ్రామానికి చెందిన కడ తట్ల శివ, మజ్జిగ అయ్యన్న ద్విచక్ర వాహనంపై కర్ణాటక మద్యం తీసుకెళ్తుండగా పట్టుకొని మద్యం, బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ వి.లింగ ప్రసాద్, ఎ.గోపాల్, పోలీసులు భరత్, నరసింహా రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా టిడిపి మండలంలోని మండిగిరి ఇన్‌ఛార్జ్ శ్రీనివాస ఆచారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చేతుల మీదుగా అన్నదానాన్ని ప్రారంభించారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

పొలం పనులకు కూలికి వెళ్తున్న మహిళను ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని ఐరన్‌బండ గ్రామంలో చోటుచేసుకుంది. సిఐ ఎ.గంగాధర్ వివరాల మేరకు... ఐరన్‌బండ గ్రామానికి చెందిన బోయ రవి, ఆయన భార్య బోయ జయశ్రీ (29) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన మరో మహిళతో కలిసి బోయ జయశ్రీ కూలి పనులకు బయల్దేరారు. మార్గమధ్యంలో ఆంజనేయ స్వామి మాన్యం రస్తా, ముల్లా చిన్నవలీ పొలం దగ్గర వెనుక వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొని జయశ్రీ పడిపోయారు. చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపి తన భార్య మరణానికి కారణమయ్యాడని ముల్లా చిన్న వలీపై మృతురాలి భర్త బోయ రవి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విరుపాపురం డిపిఇపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకోబరావును ఘనంగా సన్మానించారు. మండలంలోని విరుపాపురం సర్పంచి ప్రహ్లాద ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, అధికారులు, పలువురు ఉపాధ్యాయుల సమక్షంలో సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, ఉప సర్పంచి వసంత యాదవ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న నాయకులు

వసతి గృహానికి రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని బీసీ బాలికల వసతి గృహానికి రహదారి నిర్మాణ పనులను సోమవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీ సర్పంచి హైమావతి ఆధ్వర్యంలో చేపట్టారు. హాస్టల్ నుంచి విద్యార్థినులు పాఠశాలలకు వెళ్లడానికి వీలుగా పిల్ల కాలువపై కల్వర్టు నిర్మించి రహదారి ఏర్పాటు చేయనున్నామని సర్పంచి హైమావతి తెలిపారు. పాఠశాల ఆవరణతోపాటు రహదారి నిర్మాణ స్థలంలో ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను జెసిబి యంత్రంతో తొలగించామన్నారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.


పనులు చేయిస్తున్న సర్పంచి హైమావతి

'బస్సు సర్వీసు సమయపాలన పాటించాలి'

ఆదోని : చిప్పగిరి మండలం బంటనహాల్‌కు నడిపే బస్సు సర్వీసులు సమయపాలన పాటించాలని సర్పంచి తనయుడు కావేటప్ప గారి సురేష్, గ్రామస్తులు కోరారు. సోమవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... గ్రామస్తుల బస్సు సౌకర్యం కల ఈ మధ్యే నెరవేరిందన్నారు. గ్రామానికి ఉదయం 8 గంటలకు బస్సు రావాలని కోరారు. రాజశేఖర్, బిజీ మల్లికార్జున, కట్ల గోపాల్, ఈశ్వర్, ఆవుల కృష్ణ, జయప్ప, గోపాల్, తిమ్మయ్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాలనీలో అధికారులు, టిడిపి నాయకుల పరిశీలన

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం వైఎస్ఆర్ కాలనీ వాసుల విన్నపం మేరకు అధికారులు, టిడిపి నాయకులు పరిశీలించారు. సోమవారం కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను ఎంపిడిఒ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు, రాజానందు కాలనీ ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. 'వైఎస్ఆర్ కాలనీ జలమయం' అనే శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురించిన కథనానికి స్పందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో సిసి రోడ్లు, డ్రెయినేజీ లేక మోకాళ్ల లోతు నీళ్లు నిలబడి గుంతలుగా మారింది. నడవడానికి వీల్లేక బురదమయంగా మారిందని, ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. అధికారులు, నాయకులు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ఇటీవల భారీ వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు, అనారోగ్యంతో వచ్చిన ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఎపిఒ జుబేర్, పంచాయతీ కార్యదర్శి శివప్ప, విఆర్ఒ ఆదెప్ప, నరసప్ప, గొట్టయ్య పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

'అరుణ్‌జ్యోతి నగర్ సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని అరుణ్ జ్యోతి నగర్ కాలనీలో సిసి రోడ్డు, డ్రెయినేజీతో పాటు మహిళలకు మురుగుదొడ్లు నిర్మించాలని కాలనీవాసి హెబ్బటం జి.రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని గతంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. వీధి దీపాలు, తాగునీరు, సిసి రోడ్డు లేక పాఠశాలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతోపాటు ప్రజలు ఇబ్బంది పడుతున్నార్నారు. కురిసిన భారీ వర్షాలకు అరుణ్ జ్యోతి నగర్ కాలనీలో మోకాళ్ల లోతు గుంతల్లో నీళ్లు నిలిచి ప్రమాదాలకు గురైన సంఘటనలూ ఉన్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని చెప్పారు. వెంకటేష్, ఈరన్న, లక్ష్మన్న, రామాంజి, అశోక్, గోవర్ధన్, అంజిని, రంగయ్య, అంజి, రవి, నరేష్, సురేష్, రాము, తిలక్, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆదోని

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగే నిరసనను జయప్రదం చేయాలని మాలమహానాడు జెఎసి ఆదోని డివిజన్ అధ్యక్షులు బసాపురం ఎల్లప్ప కోరారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

IN THE COURT OF THE HON'BLE
Ist.Addl. DISTRICT JUDGE: CUM:
MOTOR ACCIDENTS CLAIMS
TRIBUNAL:: KURNOOL.
M.V.O.P. No.277/2021.
1. E. Venkatesh.
2. E. Kondamma. ...Petitioners.
Versus
1. M.Ram Mohan.
2. Oriental Insurance Co., Ltd., Rep by its Divisional Manager, Kurnool.
3. K.Mahesh. ...Respondents.
NOTICE TO RESPONDENT NO.3.
K. Mahesh, S/oK. Anand, Major,
Drivewr of the vehicle, Hindu,
R/o H.No.17/837/50/1, Kranti Nagar,
Adoni town and Mandal, Kurnool -518301
Where as the petitioner has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 20-09-2024 at 10-30 A.M before the said court, failing which the matter will be decided in your absence.
Sri.M.L.Srinivasa Reddy,
Advocate,
CellNo. 9440290266
KurnoolDist. A.P.
Advocate for petitioner

IN THE COURT OF THE HON'BLE
Ist.Addl. DISTRICT JUDGE: CUM:
MOTOR ACCIDENTS CLAIMS
TRIBUNAL:: KURNOOL.
M.V.O.P. No.276/2021.
Y. Bala Gangadhar @ Gangadhar. ...Petitioner.
Versus
1. M.Ram Mohan.
2. Oriental Insurance Co., Ltd., Rep by its Divisional Manager, Kurnool.
3. K. Mahesh. ...Respondents.
NOTICE TO RESPONDENT NO.3.
K.Mahesh, S/oK. Anand, Major,
Drivewr of the vehicle, Hindu,
R/o H.No.17/837/50/1, Kranti Nagar, Adoni town and Mandal, Kurnool -518301
Where as the petitioner has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 20-09-2024 at 10-30 A.M before the said court, failing which the matter will be decided in your absence.
Sri.M.L.Srinivasa Reddy,
Advocate,
CellNo. 9440290266
KurnoolDist. A.P.
Advocate for petitioner

మహారాజ శ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి, ఆదోని, ఎట్ కర్నూలు
ఓ.ఎస్.నెం.2/2016
సాకరే తేజప్ప మరియు ఇతరులు. ...వాది
వర్సెస్
శ్రీమతి సావిత్రి బాయి మరియు 18 మంది ఇతరులు. ...ప్రతివాదులు
టు,
డి.20 : శ్రీమతి శంబు శిరీష
భర్త ఎస్.సంతోష్, వయస్సు 44 సంIIరాలు,
ఓ.ఎస్.ఎస్.గవర్నమెంట్ ఉద్యోగి, ప్లాట్ నెం.246,
ద్వారకనగర్, ఉప్పల్, మెద్చల్,
మల్‌కర్జగిరి జిల్లా-500039
డి.21 : శ్రీమతి వి.ప్రత్యుష,
భర్త వి.దేవందర్, వయస్సు 42 సంII,
ఓ.సి.సి.:హౌస్‌వైఫ్, ఇంటి నెం.8-2-150,
భగత్ నగర్, కరీంనగర్-5005001
పై దావాలో పేర్కొన్న ప్రతివాది అయిన 20వ ప్రతివాదికి మరియు 21వ ప్రతివాదికి కోర్టు వారు నోటీసు జారీ చేసినారు. దానిని కోర్టువారు ప్రజాశక్తి పేపరు ద్వారా నోటీసు జారీ చేయమని కోర్టువారు అర్డరు 28.08.2024 ఈ కేసులో ప్రతివాది అయిన 20వ మరియు 21ప్రతివాది ఏమైనా ఆక్షేపణలు వున్నా యెడల తేది : 25-09-2024 ఉదయం 10.30 గంIIలకు, హాజరు కావలనని కోరడమైనది. మీరుగాని, మీ న్యాయవాది గాని హాజరు కావలెను. లేని యెడల, మీకు వ్యతిరేకంగా తీర్పు తీర్మానించబడునని తెలియజేడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 25-09-2024
టి.ఎల్.వి.సుభ్రమణ్యశర్మ,
వాది పరం అడ్వకేటు,
ఆదోని.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) ఆదోని.
E.P.NO. 106/2017 in O.S. 216/2016
Between: B.Lakshmamma died by her L.Rs.
1. Boya Chinna Gudyanna @ Boya Hanumanthappa, S/o Boys Chinna Nagi Reddy Died by his L.Rs., all ready on records as D.Hrs., 2 to 10.
2. Boya Pedda Thikkanna, S/o Boya Chinna Gudyanna, aged about 61 years,
3. Boya Chinna Thikkanna, S/0 Boya Chinna Gudyanna, aged about 55 years,
4. Boya Lingamma, D/o Boya Chinna Gudyanna, aged about 50 years,
5. Boya Lakshmi D/o Boya Chinna Gudyanna, aged about 45 years,
6. Boya Giramma D/o Boya Chinna Gudyanna, aged about 40 years,
7. Boya Chinna Reddy, S/o Boya Chinna Gudyanna, aged about 35 years,
8. Boya Chinna Lakshmi D/o Boya Chinna Gudyanna, aged about 32 years, (died without marriage)
9. Boya Anjinamma D/o Boya Chinna Gudyanna, aged about 30 years,
10. Boya Ramanjaneyulu S/o Boya Chinna Gudyanna, aged about 25 years, All are Hindus and agriculturists, resident of Kallukunta village, Peddakadabur Mandal, Kurnool District. ... **Decree Holders**
And
1. Boya Chinnakadabur Chinnanna **Since Died by his And L.Rs. J.Drs. 2 to 10.**
2. Boya Anjinamma W/o late Boya Chinnakadabur Chinnanna, 68 years,
3. Bova Hanumanthamma D/o late Boya Chinnakadabur Chinnanna, 48 years, R/o Behind Govt., School, Pallipadu village, Kosigi Mandal, Kurnool District.
4. Boya Narasamma D/o late Boya Chinnakadalur Chinnanna, 45 years, Near Anjineya Swamy Temple, R/o Peddathurabalam Village, Adoni Mandal
5. Boya Lakshmi W/o Thikkanna, D/o late Boya Chinnakadabor Chinnarina, 43 years, R/o near Mudrangappa Swamy Matam, Peddakadabur village and Mandal, Kurnool District.
6. Boya Anjinalah s/o late Boya Chinnakadabur Chinnanna, 38 years,
7. Boya Pedda Hussaini S/o late Boya Chinnakodabur Chinnanna, 35 years,
8. Boya Chinna Hussainamma D/o late Boya Chinnakadabur Chinnanna (kallukunta) aged 30 years, Near Bangaramma temple, Gavigattu village Peddakadabur Mandal,
9. Boya Chinna Hussaini 5/o late Boya Chinnakadabur Chinnanna, 28 years,
10 Boya Thikkaswamy, S/o late Boya Chinnakadabur Chinnanna, 25 years, J.Drs. 2,6,7,9 & 10 are residents of Kallukanta village of Peddakadabur Mandal
.... **Judgment-Debtors**
బహిరంగ వేలం ప్రకటన
ఇదుమూలంగా ప్రజలందరికి తెలియజేయడం ఏమనగా ఈ క్రింద కనబరిచిన షెడ్యూలు ఆస్థిని పై తెలిపిన కోర్టు యందు బహిరంగంగా తేది 19-09-2024న ఉదయం 10-30 నిIIల నుండి సాయంత్రం 5-00 గంII మధ్య సమయంలో వేలం వేయుదురు. షెడ్యూలు ఆస్థిని కొనదలచినవారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును. షెడ్యూలు ఆస్థి వివరాలకు కోర్టు రికార్డును గాని D.Hrs. వకీలు ఆఫీసులోగాని తెలుపుకొవచ్చును.
Lands situated within the registration District of Kurnool and Sub-registration District of Adoni within the Schedule limits of Kallukunta village of Peddakadabur Mandal, with the following particulars.

Sl. No.	Sy.No.	Extent
1.	6/6	Ac. 0-05 cents
2.	6/8	Ac. 0-08 cents
3.	6/9	Ac. 1-42 cents
4.	6/10	Ac. 2-06 cents
Total extent		**Ac. 3-61 cents**

Common Boundaries for Sy. No. 6/6, 6/8, 6/9 and 6/10
East : Bajari's land,
West : U.Ayyanna's land,
North : Limca Chinnanna's Land
South : Hillock
The D.Hr's value Rs. 1,50,000-00
Court Amen Value : Rs. 2,80,000-00
Encumbrance : NIL.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరుక)
S. BASHEER,
B.Com., B.L.,
Advocate for Decree-holders.
Adoni-518301.